తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
20 డిసెంబర్ 2024
పేజీలు : 08





## సమగ్ర మాస్టర్ ప్లాన్ కోసం డ్రోన్ ఏరియల్ సర్వే

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి డిసెంబర్ 19 (జనంసాక్షి) :** ప్రభుత్వం చేపట్టిన అమృత్ 2.0 పథకంలో ఎంపికైనందున ప్రభుత్వ ఆదేశాల మేరకు సమగ్ర మాస్టర్ ప్లాన్ కొరకు డ్రోన్ ఏరియల్ సర్వే నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం నుండి రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్-వరంగల్ తో కలిసి డ్రోన్ ఏరియల్ సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాల మున్సిపల్ పరిధిలోని నివాస, వాణిజ్య, వ్యవసాయ భూముల గుర్తింపు, అభివృద్ధి, ఇతర అంశాల పరిశీలన కొరకు డ్రోన్ ఏరియల్ సర్వే నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని మున్సిపాలిటీలు వేగంగా అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మిగతా 2లో..

## 'బలగం' మొగిలయ్యకు 'పెద్ది' ఘన నివాళి

**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 19 (జనం సాక్షి) :** బలగం మొగిలయ్య' మృతి పట్ల వారి పార్థివదేహానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గురువారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండల కేంద్రంలో బలగం మొగలిరే మృతి చెందడంతో స్థానికంగా మొగలిరే కుటుంబాన్ని పరామర్శించి మృతునికి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. బలగం మూవీ ఫేమ్ జానపద కళాకారుడు మొగిలయ్య మృతి చెందడం బాధాకరమన్నారు. దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన గత కొద్ది రోజుల నుంచి కిడ్నీ వ్యాధితో పాటు గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడు.కొన్నాళ్లుగా ఇంటి వద్ద వైద్య చికిత్స తీసుకుంటున్నాడు. ఈ క్రమంలో మృతి చెందాడు. కాగా, జబర్దస్త్ ఫేమ్ వేణు దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం బలగం. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాలో క్లైమాక్స్ పాట అందరినీ ఏడిపించిన విషయం తెలిసిందే. బుడగజంగాల కళాకారులు పస్తం మొగిలయ్య దంపతులు పాడిన ఈ పాట తెలంగాణ ప్రజలను కన్నీళ్లు పెట్టించిందని ఆయన తెలిపారు.



### 'బలగం' మొగిలయ్య కుటుంబానికి ఆపన్నహస్తం

తెలంగాణ సినిమా "బలగం" లో చివరి ఎమోషనల్ పాట పాడి అందరిని ఆకట్టుకున్న నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన బుడగ జంగాల కళాకారులు "పస్తం మొగిలయ్య " అనారోగ్యంతో బాధపడుతూ డయాలసిస్ ద్వారా చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకుని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆనాడు తక్షణమే స్పందించి తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ సహాయ నిధి నుండి చికిత్స పూర్తయ్యేవరకు వైద్య ఖర్చులకు ఎన్ని లక్షలైన సరే చెక్కును అందజేస్తామని, ప్రొసీజర్ వెంటనే ప్రారంభించి ఒకటి/రెండు రోజుల్లో వైద్యం కొరకు మొగిలయ్య ని హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ కు తరలించి మెరుగైన వైద్యం అందించడం జరిగిందన్నారు..బలగం సినిమాలో తమ అద్భుతమైన పాట ద్వారా ప్రేక్షకులను మెప్పించిన దుగ్గొండికి చెందిన మొగిలయ్య-కొమురమ్మ మిగతా 2లో..

## ఒకే కుటుంబంలా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం

- సింగపురం ఇందిరకు నాకు ఎలాంటి విభేదాలు లేవు
- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్పూర్, డిసెంబర్ 19 (జనంసాక్షి) :** పాత కొత్త అని తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీలో ఉన్న అందరము ఒకే కుటుంబములా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 30ఏళ్లుగా నియోజకవర్గ ప్రజలు నన్ను స్వంత బిడ్డలా అక్కున చేర్చుకొని ఆశీర్వదిస్తున్నారని, వారి రుణం తీర్చుకోలేనిదని అన్నారు. 15ఏళ్ల తర్వాత నా పై నమ్మకంతో మళ్ళీ నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారాని కాబట్టి వారి నమ్మకం నిలబెట్టుకునే విధంగా పని చేస్తానని తెలిపారు. సింగపురం ఇందిరా కి నాకు ఎలాంటి అభిప్రాయబేధాలు గాని, విబేధాలు గాని లేవని తెలిపారు. ఈ సంక్రాతి లోగ స్టేషన్ ఘనపూర్ గ్రామాన్ని ముఖ్యమంత్రి తో మాట్లాడి మున్సిపాలిటీగా ప్రకటన చేయిస్తానని దాని తో పాటే మున్సిపాలిటీ అభివృద్ధికి 25 కోట్ల నిధులు కూడా సీఎం తో మంజూరు చేపించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. అదే విధంగా మున్సిపాలిటీ కేంద్రంలో 500మంది కూర్చునేవిధంగా మున్సిపాలిటీ టౌన్ హాల్ నిర్మించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోనే అత్య ధికంగా స్టేషన్ ఘనపూర్ గ్రామానికి 250 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అర్హులైన ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందే విధంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు చూడాలని కోరారు. ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 750కోట్ల నిధులు తెచ్చుకున్నామని, రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు రాలేదని స్పష్టం చేశారు. రానున్న 18 నెలల్లో అంటే 2026 మే వరకు స్టేషన్ ఘనపూర్ రూపు రేఖలు మార్చేస్తానని నియోజకవర్గ ప్రజలకు మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెలిదే వెంకన్న, నీల గట్టయ్య, బూర్ల శంకర్, నీల సోమన్న, నీల శ్రీధర్, తోట వెంకన్న, సింగపురం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కప్ పోటీలో భీమదేవరపల్లి హవా

**భీమదేవరపల్లి డిసెంబర్ 19(జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి దాకా తీర్చిదిద్దాలని లక్ష్యంతో నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 పోటీలో భీమదేవరపల్లి మండలం క్రీడాకారులు సంచలన విజయాలు సాధించారు. హనుమకొండ లోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జిల్లాలోని అన్ని మండలాల నుండి హాజరైన క్రీడాకారులతో నిర్వహించిన సీఎం కప్ పోటీలో భీమదేవరపల్లి జట్లు అత్యద్భుతమైన ప్రదర్శన కనబరిచి వివిధ క్రీడల్లో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. గాజు తిరుపతి కెప్టెన్ గా వ్యవహరించిన భీమదేవరపల్లి జట్టు కబడ్డీ పురుషుల విభాగం పోటీలో విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయి కి ఎంపికయ్యారు. కబడ్డీలో ఆటగాళ్లు శ్రవణ్, అజయ్, వేణు అద్వితీయంగా ఆడి జట్టుకు విజయాన్ని సాధించి పెట్టారు. మహిళల ఖో ఖో పోటీలో భీమదేవరపల్లి జట్టు హనుమకొండ జట్టును ఓడించి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. అంతేకాకుండా కరాటే 60 కేజీల విభాగంలో జరిగిన పోటీలో మండలానికి చెందిన రవళి అత్యుత్తమ ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకొని రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారు. అథ్లెటిక్స్ విభాగంలో వి. స్వామి లాంగ్ జంప్‌లో మిగతా 2లో..

## అమిత్ షాను వెంటనే భర్త రఫ్ చేయాలి

**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 19 (జనం సాక్షి) :** రాజ్యసభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత సామాజిక ఉద్యమకారులు అయిన అంబేద్కర్ను అవమానిస్తూ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఖిలా, వరంగల్ పడమరకోట అంబేద్కర్ విగ్రహం ముందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగం ద్వారా పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికై ఆయన్ని గేలిచేసి మాట్లాడడం బ్రాహ్మణీయ దురాహంకారానికి



నిదర్శనమని వారు అన్నారు అణగారిన వర్గాలకు వివిధ వర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన ఘనత డాక్టర్ అంబేద్కర్‌ది అని వారన్నారు. కేంద్రంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను రద్దుచేసి అధ్యక్ష తరహా పాలన వ్యవస్థను తీసుకురావడానికి కుట్రలు కుతంత్రాలు చేస్తున్నదని ఇందులో భాగమే జమిలి ఎన్నికల విధానం అని వారు ఆరోపించారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ సమాఖ్య స్ఫూర్తిగా విరుద్ధంగా ఏక కేంద్ర బ్రాహ్మణీయ ఫాసిస్టు పరిపాలన విధానమును తీసుకురావడానికి ఇలాంటి దుర్మార్గాలకు ఒడగడుతున్నదని వారు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ టి ఏ కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల నాగరాజు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ మైదం సంజీవ అంబేద్కర్ సంఘం నాయకులు మోహన్ మానవ హక్కుల వేదిక నాయకులు పాలకుర్తి సత్యం మైదం పాణి బండి కుమారస్వామి పి వై ఎల్ జిల్లా నాయకులు హరిబాబు ఇనుముల కృష్ణ ఎండి అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## 'బలగం' మొగిలయ్యకు 'పెద్ది' ఘన నివాళి

దంపతులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది.. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దృష్టికి మొగిలయ్య సమస్యను వివరించారు. అతనికి నిమ్స్ లో మెరుగైన వైద్యం ఇప్పించటమే కాకుండా పేద దళితకుటుంబానికి చెందిన మొగిలయ్యకు దళితబంధు మంజూరు చేయించారు. ఆది నుండి మొగిలయ్య కుటుంబానికి అండగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్, ఆకుల శ్రీనివాస్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్ రావు, మాజీ ఎంపీపీ కాట్ల భద్రయ్య గుండెకారి రవీందర్, క్లస్టర్ బాధ్యులు, కంచర కట్ల శ్రీనివాసరెడ్డి, ఆరె జయపాల్ రెడ్డి, సర్పంచ్లు,మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఎస్పీకి సన్మానం



**నిర్మల్ బ్యూరో, డిసెంబరు 19 (జనం సాక్షి) :** ఇటీవల బదిలీ పై నూతన ఏఎస్పీగా వచ్చిన ఉపేందర్ రెడ్డిని గురువారం నిర్మల్ జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ సయ్యద్ హైమద్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈసందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్య ఉందని దానిపై దృష్టి పెట్టాలని కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట అప్ నేతలు, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపికైన బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ విద్యార్థులు

**భూపాలపల్లి, డిసెంబర్ 19 (జనం సాక్షి):** భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లోని ఇద్దరు విద్యార్థులు సీ.ఎం. కప్ 2024 - 25లో భాగంగా రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో డివైఎస్ఓ, జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుట్ బాల్ పురుషుల విభాగం నుండి బాలాజీ విద్యార్థులు ఎంపికయ్యారని, ఈ నెల 27 నుండి 29 వరకు హైదరాబాద్ లోని జింఖానా మైదానంలో జరగబోయే రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలలో పాల్గొంటారని స్థానిక ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్ తెలియజేశారు. ఈ పోటీలకు ఎంపికైన 10 వ తరగతి విద్యార్థులు పిక్కల సాత్విక్, చంద్రగిరి రితిక్ బాబులను ప్రిన్సిపాల్ పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు. త్వరలో జరగబోయే



రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించాలని, జిల్లాకి, పాఠశాలకి , తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ ఏ.వనజ, సెక్రటరీ జి .రాజేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీ రాజేష్ కుమార్ ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## సమగ్ర మాస్టర్ ప్లాన్ కోసం డ్రోన్ ఏరియల్ సర్వే

తెలిపారు. ఈ సర్వేలో భాగంగా అమృత్ 2.0 సంబంధించి నివేదిక అందిన అనంతరం తదనుగుణంగా మాస్టర్ ప్లాన్లో మార్పులు చేసి సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల మున్సిపాలిటీ కార్పొరేషన్గా మార్చేందుకు ప్రతిపాదనలు ఉన్నందున డ్రోన్ ఏరియల్ సర్వే ద్వారా భూముల సమాచారం సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్రెడ్డి, జిల్లా సంక్షేమాధికారి రౌఫాన్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి కీర్తి రాజ్వీరు, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్, జిల్లా టౌన్, కంట్రీ ప్లానింగ్ అధికారి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అమిత్ షాను కేంద్ర మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలి



**వాజేడు (జనంసాక్షి) :** భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంభేడ్కర్ గురించి పార్టమెంట్ లో కేంద్ర హెూం శాఖా మంత్రి అమిత్ షా చేసిన వ్యాక్యలు దురదృష్ట కరమని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజక వర్గ ఉపాధ్యక్షులు కుమ్మరి రాంబాబు అన్నారు. అంబేద్కర్‌ను కించపరిచేలా నిండు సభలో అవమానించేలా మాట్లాడిన అమిషాను తక్షణమే మంత్రి వర్గం నుండి తొలగించి ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ కేసులో అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

## చెన్నారావుపేటలో అయ్యప్ప మహా పడిపూజ

- **ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్**



**చెన్నారావుపేట, డిసెంబర్ 19 (జనం సాక్షి):** చెన్నారావుపేట గ్రామంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం భూషబోయిన కొమురయ్య ఇంట్లో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి అభిషేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం భూషబోయిన రాజేష్ తేజశ్రీ, సతీష్ స్రవంతి దంపతులు అయ్యప్ప స్వాములకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీలో భీమదేవరపల్లి హవా

రెండవ స్థానం, షాట్ పుట్ లో మూడో స్థానాన్ని సాధించారు. 100 మీటర్ల పరుగు పందెంలో వి. అరవింద్ మూడో స్థానాన్ని పొందారు. భీమదేవరపల్లి మండల ఫిజికల్ డైరెక్టర్లు శ్యామ్ సుందర్, మోహన్, రాజేశ్వరి, అనిత,, స్వప్న, చంటి, రవళి తమ శిక్షణతో క్రీడాకారులను తీర్చిదిద్ది ఈ విజయం సాధించడంలో దోహదపడ్డారు. భీమదేవరపల్లి మండల క్రీడాకారులు సాధించిన విజయం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారులు, ఫిజికల్ డైరెక్టర్లను మండలానికి చెందిన సీనియర్ క్రీడాకారులు పలువురు రాజకీయ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వాతి నాగరాజు, సీనియర్ క్రీడాకారులు రవి, సురేందర్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి దినోత్సవ సందర్భంగా ముగ్గుల పోటీలు

**భూపాలపల్లి, డిసెంబర్ 19 (జనం సాక్షి):** భూపాలపల్లి ఏరియాలో సింగరేణి దినోత్సవ సందర్భంగా స్థానిక బి ఆర్ అంబేద్కర్ స్టేడియం లో మహిళలకు ముగ్గుల పోటీలు, దీపాలంకరణ పోటీలు గురువారం సాయంత్రం నిర్వహించారు. 96 మంది మహిళలు ఈ పోటీలో పాల్గొని ముగ్గులు వేసి దీపాలంకరణలు చేశారు కార్యక్రమానికి రమణి వెంకట్రామిరెడ్డి, మాధవి ప్రసాద్, హెచ్ యం సిహెచ్ ఝాన్సీ లు న్యాయనిర్ణేతలుగ వ్యవహరించారు. విజేతలకు 23 వ తేది సింగరేణి దినోత్సవ వేడుకలలో రోజున బహుమతులు ఇవ్వబడతాయని అధికారప్రతినిధి కె మారుతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జి రాజు డివైపియం, రాజ్యలక్ష్మి, శ్రీనివాస్ , శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## సీఎం కప్ 2024 జిల్లాస్థాయి సైక్లింగ్ పోటీలు



**భూపాలపల్లి, డిసెంబర్ 19 (జనం సాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో సీఎం కప్ 2024 లో భాగంగా జిల్లా స్థాయి సైకిలింగ్ పోటీలు చెల్పూర్ గ్రామంలో భూపాలపల్లి జిల్లా డివైస్ ఓ సిహెచ్ రఘు ఆధ్వర్యంలో ఈ క్రీడలకు స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ అధ్యక్షతన బాలురకు 10 కిలోమీటర్లు, బాలికలకు ఐదు కిలోమీటర్లు సైక్లింగ్ పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సైక్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బోనాల రాజమౌళి, సెక్రటరీచాగంటి ఆనంద్, టీఎస్ సెక్రటరీ గట్టి కొప్పుల సురేష్ ,చేల్పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్ ,స్థానిక మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, మాజీ ఎంపీపీ కావటి రజిత రవీందర్, మాజీ ఎంపిటిసి మధుకర్, ఎంపిటిసి మల్హాల్ రావు, గ్రామపంచాయతీ కార్యదర్శి హరిచంద్ర రెడ్డి, సైక్లింగ్ అసోసియేషన్ కోశాధికారి మల్కాపురం సాంబరాజు, సైక్లింగ్ అసోసియేషన్ సభ్యులు మమత ,శ్రీలత, సరిత, జ్యోతి, అన్ని పాఠశాలల పి ఈ టి లు ,సైక్లింగ్ క్రీడాకారులు ,గ్రామ ప్రజలు, రాజకీయ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## చెల్పూర్ రామాలయంలో విగ్రహాల ఏర్పాటుకు రూ.3 లక్షల విరాళం



**గణపురం, డిసెంబర్ 19 (జనం సాక్షి) :** మండలంలోని చెల్పూర్ శ్రీ రామచంద్రస్వామి దేవాలయానికి చెల్పూర్ గ్రామానికి చెందిన సూర్యనేని తిరుమల్ రావు గురువారం రూ.3 లక్షలను ఆలయానికి అందజేశారు. ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ఆలయంలోని ప్రధాన మూల విరాట్లు నవగ్రహాల కోసం అయ్యే ఖర్చులో భాగంగా మొత్తం 6 లక్షల 30 వేలు కాగా అందులో మొదటి విడత రూ 3 లక్షలను ఆలయానికి తిరుమలరావు అందజేశారు. ఆలయంలో ఫిబ్రవరిలో విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు తిరుమలరావు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థుల కోసం ఆంగ్ల ఒలింపియాడ్

◆ ఆంగ్ల ప్రతిభా పరీక్షను విజయవంతం చెయ్యండి ◆ ఎల్టా ప్రధాన కార్యదర్శి బయగాని రామ్మోహన్

**మరిపెడ, డిసెంబర్ 19 (జనంసాక్షి):**ఎల్టా (ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్) మహబూబాబాద్, మహబూబాబాద్ జిల్లాలో ఎనిమిదవ మరియు తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఆంగ్ల నైపుణ్యాన్ని పెంపొందించడానికి మరియు ప్రాథమిక కమ్యూనికేషన్ సామర్థ్యాల నుండి ఉన్నత-స్థాయి అభిజ్ఞా, విద్యా నైపుణ్యాల వరకు అనేక రకాల నైపుణ్యాలను మెరుగుపరచడానికి విద్యార్థుల కోసం ఆంగ్ల ఒలింపియాడ్‌ను నిర్వహిస్తున్నాము. ఇటువంటి ఈవెంట్ యొక్క లక్ష్యం ఆంగ్లంలో విద్యార్థుల నైపుణ్యాన్ని అంచనా వేయడమే కాకుండా భాష, సాహిత్యం మరియు సమర్థవంతమైన కమ్యూనికేషన్‌పై లోతైన అవగాహనను ప్రోత్సహించడం. పరీక్షా రంగాలు: పోటీ స్థాయి మరియు తరగతి ప్రమాణం ప్రకారం వినడం, మాట్లాడటం, చదవడం, రాయడం, వ్యాకరణం మరియు పదజాలం యొక్క జ్ఞానం పెంపొందించడం. ఇట్టి ఇంగ్లీష్ ఒలంపియాడ్ మరియు ఎలక్యూషన్ పాఠశాల స్థాయి పోటీ పరీక్షలు రాష్ట్రస్థాయిలో జరుగుతున్న సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలో కూడా డిసెంబర్ 20, 2024 శుక్రవారం రోజున పాఠశాల స్థాయిలో పోటీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని. కావున గవర్న మెంట్ ఎయిడెడ్ జిల్లా పరిషత్ మోడల్ మరియు కేజీబీవీ పాఠశాలల ప్రిన్సిపల్ స్పెషల్ ఆఫీసర్స్ హెడ్ మాస్టర్స్ వారి వారి పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులకు సహకరించి ఆంగ్ల ప్రతిభా పరీక్షను విజయవంతం చేయాలని మహబూబాబాద్ జిల్లా ఎల్టా ప్రధాన కార్యదర్శి బయగాని రామ్మోహన్ కోరారు.



# గొంతులో ప్రాణం ఉన్నంత వరకు పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తా

◆ జిల్లా అధ్యక్షులు కొత్తూరు రవీందర్

**భూపాలపల్లి, డిసెంబర్ 19 (జనంసాక్షి):**ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో 2 రోజులుగా అమరణ నిరాహార దీక్ష జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ కూడలి నందు దేశ జనాభాలో 90 శాతం ఉన్న పేద మధ్యతరగతి ప్రజల కనీస అవసరాలైన విద్యా, వైద్యం, ఉపాధి ,భూమి, ఇల్లు సాధనకై అమర నిరాహార దీక్ష తెలంగాణలోని 33 జిల్లా లో 2 రోజుకు చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరు రవీందర్ మాట్లాడుతూ గత 75 సంవత్సరాల స్వతంత్ర దేశంలో కనీస అవసరాల కోసం ఉద్యమాలు చేయడం సిగ్గుచేటుగా ఉందని చెప్పుకుంటూ ఆదాని అంబానీ ఆస్తులు రోజు రోజుకి ఏ విధంగా అయితే పెరుగుతున్నాయో, అదేవిధంగా మన దేశంలో పేదరికంతో పేదవాడు ఇంకా పేదవాడిగా మారుతు న్నాడు. ఇదెక్కడి న్యాయం అని ప్రభుత్వాలను నిలదీస్తూ, ఇకనైనా ప్రభుత్వాలు పేద మధ్యతరగతి ప్రజలను పట్టించుకోవాలని, పేద మధ్యతరగతి ప్రజలను ఒక ఓటు వేసి యంత్రంలా చూస్తున్నాయి. ఏ విధంగా అంటే ఎన్నికల సమయంలో సంక్షేమ పథకాల పేరుమీద మోసం చేస్తూ పేద మధ్యతరితి ప్రజలను మోసం చేస్తున్నాయి. ఓట్లు మావి సీట్లు మీవా శ్రమ మాది ఫలితం మీద ఈ విధంగా ప్రజలను దోపిడీకి గురి చేస్తూ మా ఓట్లతో గెలిచిన ప్రభుత్వాలు మా హక్కులను



ఎందుకు నెరవేర్చారు, ఎందుకింత చిన్నచూపు, ఎందుకు ఇంత నిర్లక్ష్యం ప్రభుత్వాలు వెంటనే స్పందించి నెరవేర్చాలని ధర్మసమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది. గొంతులో ప్రాణం ఉన్నంత వరకు పేద ప్రజల పక్షాన పోరాటం లో వెనుకంజ వేయనని చెప్పడం జరిగింది.దీక్షకు మద్దతు తెలుపుతూ కుల సంఘాల జిల్లా నాయకులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, కేతిరి సుభాష్, క్యాతం మహేందర్, రజనీకాంత్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు కడెం రవి, చిట్యాల శ్రీనివాస్ , శీల పాక నాగరాజ్, మండల నాయకులు కార్యకర్తలు ప్రజల మద్దతు రోజురోజుకు పెరుగుతుంది.

# అయ్యప్ప స్వాములు క్షేమంగా ప్రయాణించండి

◆ భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్

కేరళలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనానికి వాహనాల్లో వెళ్లే స్వాములు క్షేమంగా ప్రయాణించాలని భైంసా ఏఎస్పి అవినాష్ కుమార్ సూచించారు. గురువారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో భైంసా కాలనీ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో వాహనాల్లో శబరి యాత్రకు వెళ్లే స్వాముల కొరకు ఉచితంగా ప్రథమ చికిత్స కిట్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల్లో శబరిమల కు వెళ్లే స్వాములు వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు తమ వద్ద ఉంచుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా వాహన చోదకులు సైతం అతివేగమే ప్రమాదానికి కారణమైన విషయాన్ని మరవద్దని సూచించారు. రాత్రి సమయాల్లో ప్రయాణించే సమయాల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు. యాత్రకు వెళ్ళే ముందు వాహనాలను కండిషన్లో ఉంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా దూర ప్రయాణం కావడంతో డ్రైవర్లు సైతం వేగంపై నియంత్రణ ఉంచుకోవాలని పేర్కొన్నారు. అయ్యప్ప



సేవా సమితి సభ్యులు ప్రథమ చికిత్స కిట్లను పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఆధ్యాత్మికంతో పాటు సేవాభావం సైతం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు ఆశ మొల్ల మోహన్, గురుస్వాములు శివాజీ, భూమేష్, సాయిబాబా, సర్కిల్ సిఐలు, అయ్యప్ప సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద కేంద్రమంత్రి దిష్టిబొమ్మ దహనం

◆ అహంకారం అమిత్ షా ను మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలి ◆ ప్రజా సంఘాల నాయకులు

**భీమదేవరపల్లి, డిసెంబర్ 19(జనంసాక్షి):** పార్లమెంట్ సాక్షిగా దేశ రాజ్యాంగాన్ని రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్ ను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన అహంకారి హోం మంత్రి అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద గురువారం మండల అంబేద్కర్ సంఘం కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజు,ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున నిరసన రాస్తారోకో చేసి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలోని పౌరులందరూ సమాన హక్కులతో ఉండాలని బాబా సాహెబ్ అంబేద్కర్ సంవి విధానాన్ని రచిస్తే అది తెలియని మూరు?డు కేంద్రం మంత్రి అంబేద్కర్ పట్ల అనుచితంగా కించపరిచే విధంగా మాట్లాడాన్ని తమ తీవ్రంగా ఖండిస్తున్నట్లు అన్నారు. అంబేద్కర్ అనే బదులు ఏదో ఒక దేవుడిని స్మరించుకుంటే సగ్గలోకం దొరుకుతుందని ఎగతాళి చేసి పార్లమెంట్లో అవహేళనగా మాట్లాడిన అమిత్ షాపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కేంద్ర మంత్రి పదవి నుండి తక్షణమే తొలగించాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, మండల జేఏసీ చైర్మన్ దేగల సారయ్య, ప్రొఫెసర్ వీరన్న నాయక్,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రతినిధి తూముల సదానందం రాష్ట్ర కార్యదర్శి తోందూరు ఎల్లన్న, ఉదయ్ కుమార్ పట్రా, కండె సుధాకర్,రేణిగుంట్ల బిక్షపతి,



మాడుగుల అశోక్,జిల్లా టిఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షులు అంబాల చక్రపాణి,మాడుగుల సంపత్,తాడూరి చిరంజీవి,చిదురల స్వరూప,శారదా, చంద్రకళ, తాళ్లపల్లి మధుకర్ పచ్చనూరు కరుణాకర్, కొమ్ముల నాగేష్ వేముల జగదీష్,గడిపే ప్రసాద్, మంచాల వెంకటస్వామి, పుల్ల రాంకుమార్, కొమ్ముల రవీందర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ పౌరులకు అమిత్‌షా క్షమాపణ చెప్పాలి

◆ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్



**గణపురం,డిసెంబర్ 19 (జనంసాక్షి):**భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా పార్లమెంటరీ సభ్యత్వం రద్దు చేయాలని భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెపాక రాజేందర్ అన్నారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మూలంగా పదవిలో కూర్చుని ఇలా మాట్లాడటం దుర్మార్గంమైన విధానం అని ఆయన మండిపడ్డారు.అంబేద్కర్‌ని అవమానించడం అంటే దేశ పౌరులను అవమానించడమే అని తక్షణమే అమిత్ షా మాట్లాడిన మాటలను వెనక్కి తీస్కుని భారత దేశ పౌరులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## మైనార్టీ మహిళ ముస్లింలు కుట్టు మిషన్లు వెంటనే మంజూరు చేయాలి



**నర్సంపేట, డిసెంబర్ 19. (జనంసాక్షి):**నర్సంపేట పట్టణంలోని మైనార్టీ కార్పొరేషన్ ఆన్లైన్ ద్వారా100 కుట్టు మిషన్లు నర్సంపేట నియోజకవర్గానికి లబ్ధిదారులకు ఎంపిక చేయడం జరిగినది . 12వ వార్డు కౌన్సిలర్ ఎండి పాషా. గురువారం తెలిపారు ఆయన మాట్లాడుతూ ఆర్డీ వో కార్యాలయంలో మైనార్టీ మహిళ ముస్లిం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించినట్లు ఆయన పేర్కొన్నారు.2023. అక్టోబర్ నెలలో కుట్టు మిషన్లు ఇవ్వడం జరిగినది. ఆయన అన్నారు మరికొందరికి ఎలక్షన్ కోడ్ రావడంతో ఎలక్షన్ తర్వాత ఇస్తామని కార్పొరేషన్ అధికారులు చెప్పినారు.. ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు ఎలక్షన్ల తర్వాత ఎప్పుడు పోయి అడిగినా రేపు మాపు అని కాలయాపన చేస్తున్నారు.. పేర్కొన్నారు జిల్లా కలెక్టర్ మైనార్టీ కార్పొరేషన్ అధికారులు మరియు ఆర్డిఓ మా కుట్టు మిషన్లు ఇవ్వాలని కోరారు. కార్యక్రమములో కౌన్సిలర్ ఎండి మహబూబ్ పాషా. మైనార్టీ డిస్టిక్ ప్రెసిడెంట్ ఎండి నహీముద్దీన్ .మాజీ కో ఆప్షన్ చాంద్ పాషా. మరియు మహబూబ్ పాషా. తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం పంపిణీ చేశారు. మండలంలోని జల్లి గ్రామంలో మహమ్మద్ ఫాతిమాకు రూ. 28 వేలు, బొడ సుమన్‌కు రూ. 12 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులు మం జూరు కాగా బాధిత కుటుంబాలకు అందజేశారు. కాంగ్రెస్ గ్రామ అధ్య క్షులు బాదావత్ బాలు, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీ, మహ మ్మద్ సుభాన్, రజాక్, బోడ కిషన్, మెండె విజేందర్, జరుపుల ప్రవీణ్, గంధం బాలరాజు, రాధారపు ఏకాంబరం, అంబాల రంజిత్, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడివో శంకర్ నాయక్



పర్వతగిరి,(జనంసాక్షి) పర్వతగిరి మండలం లోని పర్వతగిరి కల్లెడ బూరుగుమల్ల దౌలత్ నగర్ గ్రామాలను ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ ఎంపీఓ పాక శ్రీనివాసులు సందర్శించి ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించి పంచాయతీ కార్యదర్శులకు రోజుకు 30 నుండి 50 ఇళ్ల వరకు పూర్తి చేయవలెనని సర్వేను వేగవంతం చేసి ఈ నెలాఖరులోగా పూర్తి చేయవలెనని తెలిపారు .

# ములుగులో సీఎం కప్పు 20 24 క్రీడలు

**ములుగు ప్రతినిధి,డిసెంబర్ 19(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశముల ప్రకారం సీఎం కప్ 2024 క్రీడల పోటీలు గ్రామస్థాయిలో మండల స్థాయిలో సెలెక్ట్ అయినటువంటి క్రీడాకారులను జిల్లా స్థాయిలో టోర్నమెంట్ కం సెలక్షన్స్ నిర్వహిస్తామని స్పోర్ట్స్ అథారిటీ వారు ఆదేశించినారు. ఇట్టి ఆదేశాల ప్రకారంగా మండల స్థాయిలో సెలెక్ట్ అయినటువంటి క్రీడాకారులతో జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుంది. జిల్లా స్థాయిలో నిర్వహించవలసిన క్రీడలను క్రీడాకారులు స్వయంగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసినటువంటి క్రీడాకారులు దిగువ తేదీలలో క్రీడలను నిర్వహించుటకు సన్నహాలు చేసియున్నారు. కావున ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసినటువంటి క్రీడాకారులు టీఎస్ డబ్ల్యూ ఆర్ఎస్ జాకారంలో ఈ తేదీల ప్రకారంగా హాజయ్యే విధంగా వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు గమనించవలసిందిగా యువజన క్రీడల అధికారి తుల రవి ఆదేశించడం జరిగింది. జిల్లా స్థాయిలో గెలుపొందిన మరియు సెలెక్ట్ అయిన వారిని స్టేట్ లెవెల్లో పంపించడం జరుగుతుంది. బేస్బాల్ నెట్ బాల్, స్విమ్మింగ్, బాస్కెట్బాల్, వాలీబాల్, రెజ్లింగ్, ఫుట్బాల్,. సైక్లింగ్,జూడో, బిలియన్స్ అండ్ స్నూకర్ జిల్లా స్థాయిలో సెలక్షన్ కం టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. 20. 12. 2024 తేదీలలో వాలీబాల్ బేస్బాల్ నెట్ బాల్ స్విమ్మింగ్ బాస్కెట్బాల్ మరియు వాలీబాల్ 21 .12 .2024 రోజున కూడా నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా 22 .12 .2024 తేదీలలో రెజ్లింగ్ ఫుట్బాల్ సైక్లింగ్ జూడో బిల్లెట్స్ అండ్ స్నోకర్స్ నిర్వహించడం జరుగుతుంది పైన తెలుపబడినటువంటి తేదీల ప్రకారము క్రీడాకారులు పాల్గొనవలసిందిగా ములుగు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి తుల రవి తెలిపారు.

# అమిత్‌షా బేషరతుగా క్షమాపణ చెప్పాలి

◆ బీఎస్పీ డిమాండ్



**పరకాల, డిసెంబర్ 19 (జనంసాక్షి):** హన్మకొండ జిల్లా పరకాల నియోజకవర్గ కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం, పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం కేంద్రమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమం నియోజకవర్గ అధ్యక్షులు కాకి శరత్ చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజు హాజరై మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను పార్లమెంటు సాక్షిగా అవమానపరచడం రాజ్యాంగాన్ని అవమానపరచడమే అని, భారత దేశ ప్రజలను అవమానపరచడమేనని అన్నారు. ఈ మాటల వెనుక రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెంటనే స్పందించాలనిడిమాండ్ చేశారు .కేంద్రమంత్రి వెంటనే క్షమాపణ చెప్పాలని లేకపోతే బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసనలు వెలువెత్తుతాయని, సుప్రీంకోర్టు అమిత్ షాపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకొని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని శనిగరపు రాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల వినయ్ అంబేద్కర్, నియోజకవర్గ ఇన్చార్జి కర్రె రమేష్, కార్యదర్శి విష్ణు, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు మడికొండ ప్రశాంత్, బివిఎస్యూ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మంద సురేష్ ,మచ్చ పవన్ కళ్యాణ్, స్వేరోస్ రాజేంద్రప్రసాద్, దొగ్గెల వినయ్, మచ్చ రాజేష్, పసుల బిక్షపతి ఓనపాకల కుమార్ పెండెల చందు పెండేల దుర్గ ప్రసాద్, చిలువేరు రాఘవ బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# నర్సంపేట ఎస్ బిఐ బ్రాంచ్ మేనేజర్ కోరె రమేష్



**చెన్నారావుపేట, డిసెంబర్ 19 (జనంసాక్షి):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు అందించే అన్ని రకాల సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని నర్సంపేట ఎస్ బిఐ బ్రాంచ్ మేనేజర్ కోరె రమేష్ అన్నారు. గురువారం అన్నదాత మహోత్సవాలలో భాగంగా లింగాపురం గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ బిఐ బ్యాంక్ వారు ప్రజలకు అందించే సేవలైన క్రాప్ లోన్స్, మార్టిగేజ్ లోన్స్, కిసాన్ రిన్ సమృద్ధి, అగ్రి ఎంటర్ ప్రైజ్ లోన్స్ తదితర లోన్స్ తీసుకోవచ్చని తెలిపారు. రైతులు వ్యవసాయ ఉత్పత్తి సంఘాలను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం అందించే సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళలు కూడ రుణాలు పొందాలని ఖాతాదారులందరు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరికి మీ వ్యక్తిగత ఖాతా వివరాలు, వన్ టైం పాస్వర్డ్ చెప్పకూడదని గ్రామ ప్రజలకు రైతులకు వివరించారు. ఈ సందర్భంగా అన్నదాత మహోత్సవాలలో భాగంగా రైతులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. లింగాపురం గ్రామ రైతులు బ్యాంక్ మేనేజర్ రమేష్, ఫీల్డ్ ఆఫీసర్ రాజేందర్‌లను శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింగాపురం మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, ఫీల్డ్ ఆఫీసర్ రాజేందర్, సంతోష్, కరుణాకర్, గ్రామ రైతులు రాజబోయిన దూడయ్య, ఎలుగోయ అశోక్, పోతు శంకర్, గోపతి కుమారస్వామి, కొమురయ్య, ఎల్లయ్య, భూషణబోయిన ఐలయ్య, తాడెం శంకర్, మామిండ్ల సాంబయ్య, మైదం ఎల్లయ్య, నరిగె శ్రీనివాస్, ఒరంగంటి కమలాకర్, రెడ్డబోయిన రాజు, మొగిలి, రాజబోయిన కుమారస్వామి, ఓదేలు, లక్ష్మయ్య, ఐలయ్య, నిమ్మనబోయిన రాజు, తప్పెట అఖిల్, పాల్గొన్నారు.

# డీఈవోను కలిసిన ఎస్‌టియుటిఎస్ నాయకులు

◆ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని వినతి



**మంచిర్యాల ప్రతినిధి,(జనంసాక్షి):** నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్‌టియుటిఎస్) మంచిర్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భట్టారి వెంకటేశ్వర్లు , చీపెల్లి బాపు తమ జిల్లా కార్యవర్గ సభ్యులు మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్యను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు .గురువారం నాడు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డీఈవో యాదయ్యకు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. రెగ్యులరైజేషన్ ప్రక్రియ పూర్తయి పెండింగ్లో ఉన్న S.G.T, L.P, P.E.T, S.Aల రెగ్యులరైజేషన్ ప్రొసీడింగ్ వెంటనే జారీ చేయాలని అలాగే మెడికల్ రీఎంబర్స్‌మెంట్ ప్రపోజల్స్‌ను త్వరితగతిన జిల్లా మెడికల్ బోర్డుకు పంపించాలని పేర్కొన్నారు. వేసవి సెలవుల్లో జరిగిన పార్లమెంట్ ఎలక్షన్ కు సంబంధించిన E.L. ప్రిసర్వేషన్ ప్రొసీడింగ్ ను తక్షణమే జారీ చేయాలని కోరారు. జిల్లాలోని పలు పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి మరియు మరమ్మత్తుల పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించాలని కోరారు. జిల్లాలో చలి తీవ్రత దృష్ట్యా విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పాఠశాల సమయాన్ని ఉదయం 9:40 నుండి సాయంత్రం 4:30 వరకు మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సంఘ నాయకులు రిటైర్డ్ ఉప విద్యాధికారి P.A.V.N. చారి , మాజీ S.T.U. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ పోకల వెంకటేశ్వర్లు , బీసగౌని శంకర్ గౌడ్ , జిల్లా S.T.U ఉపాధ్యక్షులు V.పద్మ , B.మన్మోహన్, ఆర్థిక కార్యదర్శి P.సత్యనారాయణ అదనపు ప్రధాన కార్యదర్శి M.సుమన్ , జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# మాదిగ ఉప కులాలకు న్యాయం చేయండి



**పరకాల రూరల్,(జనంసాక్షి):** షెడ్యూల్ కులాల్లోని మాదిగ, మాదిగ ఉపకులాలకు వర్గీకరణ ద్వారా న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ ఏక సభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్‌కు విజ్ఞప్తి చేశారు. గురువారం రోజున హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమీషన్ హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో విచారణ సందర్భంగా, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్ను దినేశ్, పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ప్రశాంత్ మాదిగల తో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,ఇటీవల నిర్వహించిన డీఎస్సీలో మాదిగ ,మాదిగ ఉపకులాలకు తక్కువ శాతం ఉద్యోగాలు అవకాశాలు వచ్చినయని షెడ్యూల్ కులాల వర్గీకరణ లేకపోవడం వల్ల 58 కులాలకు జరుగుతున్న అన్యాయాన్ని, హనుమకొండ జిల్లాలో 14 మండలాలలో 18 నుంచి 22% మాదిగలు ఉంటారని వర్గీకరణ లేకపోవడం వల్ల మాదిగలకు అ అన్యాయం జరుగుతుందని వివరించారు.

# రాయితీపై వరి విత్తనాలు



**కొత్తగూడ డిసెంబర్ 19 (జనంసాక్షి) :** మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ మాట్లాడుతూ మండల రైతులకు సువర్ణ అవకాశమని జాతీయ ఆహార భద్రత మిషన్ (ఎన్ ఎఫ్ ఎస్ ఎం ) పథకంలో భాగంగా రాయితీ పైన వరి విత్తనాలు ఆర్ఎన్ఆర్ -15048, ఎంటియూ -1010 కేఎన్ఎం -118 రకాల విత్తనాలు వ్యవసాయ శాఖలో అందుబాటులో ఉన్నాయని ప్రకటన ద్వారా తెలిపారు. యాసంగి వరి సాగు చేసే రైతులు సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

# నేడు డయల్ యువర్ డీఎం



**ములుగు బ్యూరో,డిసెంబర్19(జనంసాక్షి):** నేడు అనగా శుక్రవారం మధ్యాహ్నం 11 గంటల నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం ఉంటుందని వరంగల్ -2 డిపో మేనేజర్ జ్యోత్స్న ఓ ప్రకటనలో తెలిపారు.ములుగు, ఏటూరునాగారం, మంగపేట చుట్టుపక్కల ప్రాంతాలకు సంబంధించి ప్రయాణికులకు ఏమైనా సమస్యలు ఉంటే వారి సలహాలు సూచనలను కోరడం కోసం శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం ద్వారా సంప్రదించాలని కోరారు.

# పాపయ్యపేటలో బిజెపి బూత్ కమిటీల ఎన్నిక



**చెన్నారావుపేట, డిసెంబర్ 19 (జనంసాక్షి):** మండలంలోని పాపయ్యపేట గ్రామంలో 220వ బిజెపి బూత్ అధ్యక్షులుగా మరాఠీ ఉప్పలయ్య, 224వ బూత్ బిజెపి అధ్యక్షులుగా జాటోత్ బాలును గురువారం ఎన్నుకున్నారు. చెన్నారావుపేట మండల బిజెపి ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ తడుక అశోక్, బిజెపి మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్, శక్తి కేంద్ర ఇన్చార్జి కాటి హరీష్ ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు కందాల చంద్రమౌళి, మామిడాల రమేష్, మేడి సంతోష్, కోటగిరి నారాయణ, మెరుగు యాకయ్య, కోరె మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టు



**ఖానాపూర్ (జనంసాక్షి):** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ సభ్యులను ఏఎస్పై రామ్ చందర్ ముందస్తుగా అరెస్టు చేశారు. గురువారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం సందర్భంగా వీరిని అదుపులోకి తీసుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ సభ్యులు ధ్యావతి రాజేశ్వర్, నేత శ్యామ్, రాజన్న, తదితరులు ఉన్నారు.

## సత్యం స్వామి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవాలయాల పునః నిర్మాణానికి భూమి పూజ



**జనగామ ప్రతినిధి, డిసెంబర్ 19(జనంసాక్షి ):** జనగామ మండలం చౌడారం గ్రామంలో గురువారం గ్రామస్తుల ఆహ్వానం మేరకు సత్యం స్వామి ఫౌండేషన్ చైర్మన్ సత్యం స్వామి ఆధవర్యంలో గ్రామంలో ఉన్న ఎస్సీ సామాజిక వర్గాల పోచమ్మ తల్లి దేవాలయం, రంగనాయకుల స్వామి ఆలయం గట్టు మల్లికార్జుస్వామి దేవాలయం పునః నిర్మాణం చేయుట కొరకు భూమి పూజ అంగరంగ వైభవంగా జరిగినది. గ్రామస్తులు, యువకులు. పలువురి కుల పెద్దలు పాల్గొని ఒక పండగ లా పూజా కార్యక్రమంజరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యాసారపు పెద్దాపురం, ముక్క రాజయ్య(తాజ మాజి సర్పంచ్), మునిగే ఉదయ్ నరసింహారావు,(అంబేద్కర్ యోజన సంఘం అధ్యక్షుడు),మునిగే పరశురామ్( మాజీ ఉప సర్పంచ్), ముక్క పరుశరాములు. మునిగే యాదయ్య. యాసారపు యాదయ్య, ముక్క స్వామి. ఎర్ర మురళి. ఎర్ర మధు. యాసారపు ప్రవీణ్ కుమార్, యాసారపు అంజయ్య, యాసారపు కృష్ణంరాజు, యాసారపు కృష్ణ,మునిగే ధర్మయ్య,మునిగే శ్రీశైలం, భైండ్ల పూజారి, మారపాక అమృతరావు అంబేద్కర్ యువజన సంఘం ప్రతనిధులు. సత్యం స్వామి ఫౌండేషన్ వైస్ చైర్మన్ సమత ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీమన్నారాయణ. ఉపేందర్ సెట్. శ్రీరామ్. తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలి

◆ రెడ్డి సాంబశివ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి



**గోవిందరావుపేట,(జనంసాక్షి) :** జమిలి ఎన్నికల పేరుతో మరోసారి మోసంకు కుట్ర భారత పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ నీ అవమానపరిచిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ డిమాండ్ చేశారు. మండలంలోని పసర సిపిఐఎం కార్యాలయంలో గురువారం సిపిఎం పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం గుండు రామస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సాంబశివ హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా భారత హెూంమంత్రి అమిత్ షా మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. భారత రాజ్యాంగాన్ని సవరిస్తూ మనుధర్మాన్ని అమలు చేయడం కోసం బిజెపి ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రజాస్వామ్యక వాదులు ఐక్యమై మతోన్మాద ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిల్ల చిట్టిబాబు, రఘుపతి మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, మండల కమిటీ సభ్యులు గుండు లెనిన్, క్యాతం సూర్యనారాయణ, కొట్టెం కృష్ణారావు, సామ చంద్రారెడ్డి, కడారి నాగరాజు, వంక నాగేష్, గోపి శెట్టి ఐలయ్య, ఎస్డి అంజాద్, అంబాల పోషాలు, ముమ్మడి ఉపేంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

## కొండాయి గుత్తికోయ గూడెంలో హెల్త్ క్యాంప్



**ఏటూరునాగారం,డిసెంబర్19(జనంసాక్షి):**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు కొండాయి వైద్య అధికారి డా హెచ్ ప్రణీత్ కుమార్ కొండాయి గుత్తికోయ గూడెంలో హెల్త్ క్యాంపు మరియు హౌస్ టూ హౌస్ ఫీవర్ సర్వే చేయడం జరిగింది. ఇందులో భాగంగా హెల్త్ క్యాంపు మరియు ఇంటి ఇంటికి తిరిగి ఫీవర్ సర్వే చేయడం జరిగింది. 38 మందికి మందులు ఇవ్వడం జరిగింది ఇందులో ముగ్గురికి మలేరియా పరీక్షలు చేయగా ఈ పరీక్షలో నెగెటివ్ రిపోర్ట్ వచ్చింది. వారికి తగిన మందులు పంపిణీ చేయడం జరిగింది. గర్భిణీలను చెక్ చేసి ఆహారం, పరిశుభ్రత గురించి చెప్పడం, ప్రజలకు వేడి చేసిన నీరు కాచి త్రాగమని చూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ రావు,ఆశాలు లక్ష్మి, జ్యోతి, భాగ్య లక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## తూనిక కొలమానంపై విద్యార్థుల విజ్ఞాన క్షేత్ర పర్యటన



**కొత్తగూడ డిసెంబర్ 19 (జనంసాక్షి) :**మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఎంపీపీ ఎస్ దొరవారి వేంపల్లి పాఠశాల విద్యార్థులను విజ్ఞాన క్షేత్ర పర్యటనలో భాగంగా గ్రామ శివారులోని రైతుల ధాన్యం బస్తాల వద్దకు తీసుకెళ్లి తూకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సువర్ణపాక కృష్ణ మాట్లాడుతూ కళ్లాల వద్ద కాంటా ఏవిధంగా బరువులు లెక్కించే విధానంపై విద్యార్థిలకు తెలిపారు. గతంలో బాట్లు ఉండేవని కాలక్రమేనా డిజిటల్ కాంటాలపై విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం ద్వారా చూపించడం జరిగింది.అలగే విద్యార్థుల బరువులను కోలువడం వారి తోటి మిత్రుల బరువులను వారికి ప్రత్యక్షంగా తెలియజేయడం జరిగిందని, అలాగే కళ్లాల వద్ద కాంటా వేసి తూకాల్లో ప్రతి రైతులను అవగాహన ఉండాలని ,విద్యార్థులకు బరువులను ఏవిధంగా కొలువులో అవగాహన కల్పించడానికి క్షేత్ర పర్యటన చేపట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అండెం కృష్ణారెడ్డి, అంగన్వాడి టీచర్ భారతి, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండూరు గ్రామంలో బీజేపీ బూత్ అధ్యక్షులు ఎన్నిక



**రాయపర్తి,డిసెంబర్ 18(రాయపర్తి):**రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సభ్యత్వం పూర్తయిన బూత్ లలో మండల అధ్యక్షులు నూనె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో నూతన బూత్ అధ్యక్షుల ఎన్నిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి అసెంబ్లీ కో కన్వీనర్ సుంకరనేని కోటేశ్వరరావు పాల్గొని బూత్ అధ్యక్షులను ఎన్నుకున్నారు.ఆయన తెలిపిన వివరాలు. .162 బూత్ అధ్యక్షులుగా జక్కుల సందీప్ యాదవ్,161 బూత్ అధ్యక్షులుగా ముత్యాల అనిల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రచార కార్యదర్శ వడ్లకొండ రవి,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్,యువ మోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్,కార్యకర్తలు దాసరి భాస్కర్,అజయ్, రాజు,దేవరాజ్, రాకేష్,దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

### వేలం ధాన్యంలో 50 శాతం నగదు

## చెల్లించని వారిపై కేసు నమోదు

◆ జిల్లా అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్



**మంచిర్యాల ప్రతినిధి,(జనంసాక్షి):** 2022-23 సంవత్సరం రబీ సీజ న్‌కు సంబంధించి వేలంలో ధాన్యం కోటాను దక్కించుకున్న రైస్ మిల్లర్లు కనీసం 50 శాతం నగదు చెల్లి ంచని వారిపై జిల్లా కలెక్టర్ ఆదశాల మేరకు కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23 సంవత్సరం రబీ సీజన్లో జిల్లాలోని రైస్ మిల్లర్లు 63 వేల 144 మెట్రిక్ టన్నుల ధాన్యంకు వేలం పాడుకోవడం జరిగిందని, ఈ నెల 18వ తేదీ వరకు 16 శాతంతో 10 వేల 268 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే అందించడం జరిగిందని, ఇంకా 52 వేల 876 మెట్రిక్ టన్నులు బకాయి ఉన్నారని, లక్ష్యసాధనలో నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లాలోని 23 రైస్ మిల్లర్లు వేలం సంబంధిత నగదు, నిర్దేశిత లక్ష్యం కనీసం 50 శాతం పూర్తి చేయని పక్షంలో ఈ నెల 21వ తేదీ శనివారం సంబంధిత మిల్లర్లు, పూచికత్తు ఉన్న వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా నుండి 2022-23 రబీకి సంబంధించి 103 కోట్ల రూపాయల విలువ గల ధాన్యం బకాయి ఉన్నారని, ఈ విషయంపై తక్షణమే స్పందించని పక్షంలో నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్



**పెంచికల్ పేట్ డిసెంబర్ 19,(జనంసాక్షి):** అంబేద్కర్ ను, అవమనిస్తూ, వ్యాఖ్యలు చేసిన, కేంద్ర మంత్రి, అమిత్‌షాని ప్రధాని మోడీ, మంత్రివర్గం నుండి వెంటనే భంర్తరఫ్ చేయాలని, దళిత సంఘాల నాయకులు. అన్నారు. పెంచికల్ పేట్ మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద, బహుజన సంఘాల నాయకులు, గురువారం రోజున నిరసన వ్యక్తం చేస్తూ , ఆయనకు గానీ, ఆయన రూపొందించిన రాజ్యాంగానికి అవమానం జరిగితే, ఊరుకునేది లేదని, అన్నారు. దళితులు దేవునిగా భావించే, అంబేద్కర్‌ను అవమానించి నందున, ఆయన విగ్రహం వద్ద పాదాలకు నమస్కారం చేయాలని అన్నారు. అనంతరం అమిత్ షా, దిష్టిబొమ్మను దహనం చేశారు. అమిత్‌షా, డౌన్ డౌన్ అంటూ, నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

### అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమంలో

## పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర



**గణపురం, డిసెంబర్ 19 (జనంసాక్షి):** అయ్యప్ప శరణు ఘోషలతో మండలంలోని సీతారాంపురం గ్రామం మార్మోగింది. గురువారం మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి సుజాత దంపతుల ఇంటి ఆవరణలో మహా దివ్యపడిపూజ ఘనంగా నిర్వహించారు. హనుమకొండ అయ్యప్ప దేవాలయ ప్రధాన అర్చకులునిర్వహిస్తున్న అయ్యప్ప స్వామి మహాదివ్య పడిపూజ శ్రీ పద్మనాభ గురు స్వామి చేతుల మీదుగామహా పడిపూజకొనసాగింది. సుమారు రెండు గంటల పాటు మహా పడిపూజ కార్యక్రమం కొనసాగింది. వివిధ గ్రామాల నుండి విచ్చేసిన అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం అశోక రెడ్డి సుజాత దంపతులు ఆధ్వర్యంలోమహా అన్నదానకార్యక్రమం నిర్వహించారు. ఈ మహా దివ్య పడిపూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మోత కరుణాకర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు పోరెడ్డి పూర్ణ చంద్ర రెడ్డి, భూపాలపల్లి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పో లు సాని నరసింహారావు,అయ్యప్ప భక్తులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పత్తి మిల్లును తనిఖీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్



**పరకాల,(జనంసాక్షి):** పరకాల వ్యవసాయ మార్కెట్ పరిధి పట్టణంలోని హనుమాన్ కాటన్ మిల్లును గురువారం రోజున పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అకస్మికంగా తనిఖీ చేశారు. మిల్లులోజరుగుతున్న ప్రవేట్ , సిసిఐ పత్తి కొనుగోల్లను పర్యవేక్షించిచారు. రైతులకు అందుతున్న మద్దతు ధర గురించి అడిగి తెలుసుకున్నారు.

# ధర్మ సమాజ్ పార్టీ నాయకులను అరెస్టు చేయడం తగదు

**◆ ధర్మసమాజ్ పార్టీ చెన్నారావుపేట మండల అధ్యక్షులు అలువాల శ్రీనివాస్**



**చెన్నారావుపేట, డిసెంబర్ 19 (జనంసాక్షి):** ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో విద్య, వైద్య, ఉపాధి, భూమి, ఇల్లు ఈ ఐదు డిమాండ్ల పై 33 జిల్లా కేంద్రాల్లో ఆమరణ నిరాహార దీక్ష చేపడుతున్న ధర్మ సమాజ్ పార్టీ నాయకులను, కార్యకర్తలను పోలీసులతో అక్రమంగా అరెస్టులు చేయించడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నట్లు ధర్మ సమాజ్ పార్టీ చెన్నారావుపేట మండల అధ్యక్షులు అలువాల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు ప్రజలకు కావలసినటువంటి నాణ్యమైన విద్య, వైద్యం, చదువుకున్న యువతి యువకులకు వారి అర్హతను బట్టి ఉపాధిని కల్పించాలని, భూమిలేని పేద, మధ్య తరగతి కుటుంబాలను గుర్తించి సాగునీటి సౌకర్యం గల ఎకరం భూమి అందించాలని, ఇల్లు లేని వారిని గుర్తించి 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లుని కట్టించి ఇవ్వాలని ఈ ప్రధానమైన ఐదు డిమాండ్లతో తెలంగాణ ప్రభుత్వాన్ని గత నెల రోజుల నుండి 33 జిల్లాల కలెక్టర్లకు 300 మండలాల్లో తహసిల్దార్లకు వినతి పత్రాలు అందించడం జరిగిందన్నారు. కాని ప్రభుత్వం స్పందించకపోవడంతో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో 33 జిల్లా కేంద్రాల్లో ఆమరణ నిరాహార దీక్ష చేపడుతు న్నటువంటి నాయకుల్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో అక్రమంగా అరెస్టు చేయించడం తగదన్నారు. అరెస్టు చేసిన నాయకు లను బేషరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రభుత్వాలు మారిన సమగ్ర శిక్ష ఉద్యోగుల పరిస్థితులు మార ట్లేదు

**◆ 19600 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు**




**భూపాలపల్లి, డిసెంబర్ 19 (జనంసాక్షి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా పట్టణ కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు గత 12 రోజులుగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన ఉద్యోగ భద్రత పే స్కేల్ హామీని వెంటనే నెరవేర్చాలని నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రోగ్రెసివ్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పశువుల వినయ్ కుమార్ మాట్లాడుతూ సుమారు 20 సంవత్సరముల నుంచి చాలీచాలని జీతాలతో కాంట్రాక్ట్ పద్ధతిలో 19600 మంది ఉద్యోగులు, ఉద్యోగ భద్రత లేకుండా వారు వారి ఉద్యోగాన్ని కొనసాగిస్తున్నారు. గత గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇదే విధంగా 29 రోజులు నిరవధిక సమ్మె చేసినప్పుడు వీరికి మద్దతుగా ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో మీ సమస్యలను అన్నింటినీ పరిష్కరిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ప్రతి ఉద్యోగికి 20 లక్షల జీవిత బీమా, 10 లక్షల ఆరోగ్య భీమా, మహిళలకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇలాంటి అంశాలపై సమ్మె నిర్వహించడం జరుగుతుంది. మద్దతుగా ఎంఈఓలు సంజీవరెడ్డి, ప్రకాష్ బాబు, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐతే తిరుపతి, రచయితర సంఘం అధ్యక్షులు కామెడీ సతీష్ రెడ్డి, సమ్మె చేస్తున్న ఉద్యోగులు ఎండి చాంద్ పాషా, తోకల వేణు, రాజయ్య,సునీత, చంద్రకళ నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అవమానించిన హెూం మంత్రి ఆమిత్ షాను బర్తరఫ్ చేయాలి

**◆ ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ**



**నర్సంపేట, డిసెంబర్ 19 (జనంసాక్షి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను అవహేళనగా మాట్లాడి బహుజన సమాజాన్ని అవమానించిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ గురువారం డిమాండ్ చేశారు. ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో అంబేద్కర్ పైపార్లమెంటులో అనుచిత వాక్యాలు చేసిన కేంద్ర బిజెపి హెూం మంత్రి అమిత్ షా వైఖరిని ఖండిస్తూ స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు.ఆమె మాట్లాడుతూ, ప్రపంచ మేధావిగా గుర్తింపు పొంది భారత సమాజంలోని అణగారిన వర్గాల బిడ్డగా భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిండు పార్లమెంటులో ఏక వచనంతో సంబోధిస్తూ అవహేళనగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మాట్లాడడం భారత రాజ్యాంగంపై ఆయనకు బిజెపికి ఉన్న ప్రేమ ఏ పాటిదో అర్థం అవుతుందని బిజెపి మనువాద సిద్ధాంతానికి ఇది మచ్చుతునకలాగా కనపడుతుందని ఆమె అన్నారు జనాభాలో అధిక శాతంగా ఉన్న దళితులు, గిరిజనులు, బహుజనులు అణిచివేయబడాలని వారి ఉద్దేశమని నిరంతరం కష్టజీవులైన బహుజనులను దోచుకుంటూ అణచివేసి అగ్రవర్ణ పాలన కొనసాగించాలని బిజెపి ప్రయత్నిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర బిజెపి ఎన్డీఏ ప్రభుత్వానికి అంబేద్కర్ పై ఏమాత్రం ఉన్న తక్షణమే హెూం మంత్రిగా అమిత్ షాను భర్తరఫ్ చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రాజ్యాంగ పరిరక్షణకు లౌకికత్వానికి దేశ సమగ్రతకు సమాజ శ్రేయస్సు కోరుకునే ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ క్రమంలో బిజెపి ఆర్ఎస్ఎస్ మనువాద పాలనకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుక్కల యాకయ్య, బెజ్జంకి రాజేష్ పుట్టపాక సునీత, కసుబాల సతీష్,గడ్డం శీను, గడ్డం నిర్మల, బంగారి. సందీప్, . ఎండి ఖాజా, ప్రమీల,లావణ్య లతో పాటు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి,డిసెంబర్ 19(జనంసాక్షి):** రాయపర్తి మండలం కోలన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిశెర్ల కొమ్మురయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్వినీ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ మండల నాయకులు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు,మండల పార్టీ నాయకులు ఊల్లెంగుల యాదగిరి,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### జెడ్పీహెచ్ఎస్ స్కూల్ గుండెపుడి పదవతరగతి

# విద్యార్థుల పౌష్టిక ఆహారం కోసం విరాళం



**మరిపెడ డిసెంబర్ 19 (జనంసాక్షి):** విద్యార్థులకుఅల్పాహారం(పౌష్టికాహారం)అందించడం కొరకు మరిపెడ బంగ్లా వాస్తవ్యులు వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ అయిన శ్రీ దారం నాగేశ్వరరావు ముందుకు వచ్చి 30 వేల రూపాయలు పాఠశాల ప్రధానోపాధ్యాయులకి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ కష్టపడి చదివి 10/10 జిపిఏ సాధించి పాఠశాలకు , గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరడం జరిగింది. అలాగే రాబోయే రోజుల్లో తప్పకుండా పాఠశాలకు నా వంతు సహకారం అందిస్తానని తెలియజేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు సీహెచ్ మురళీకృష్ణ మాట్లాడుతూ వచ్చే పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి పాఠశాల విద్యార్థులను మండలం లో ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేస్తామని అలాగే భూరి విరాళం అందజేసిన శ్రీ దారం నాగేశ్వర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు మిత్రులు పురుషోత్తం, సోమయ్య మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం సరోజ ,కల్పన ,దత్త ప్రసాద్ ,శ్రీనివాస్, రాజు, లింగా నాయక్ ,కృష్ణారెడ్డి, ఉషావాణి ,మమత తదితరులు ఉన్నారు.

# దబ్బగుంటపల్లి పాఠశాలకు వాటర్ ప్లాంట్ వితరణ

**◆ దాతల సహకారం ఎంతో అవసరం సత్యనారాయణ**



**బచ్చన్నపేట, డిసెంబర్ 19 ( జనంసాక్షి) :** బచ్చన్నపేట మండలంలోని దబగుంటపల్లి ప్రాథమికొన్నత పాఠశాలకు మాడిశెట్టి ఉప్పలయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు మాడిశెట్టి సత్యనారాయణ 20,000 రూపాయల విలువైన మినరల్ వాటర్ ప్లాంట్ ను అందించారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే మానసిక వికాసం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి దాతలు ముందుకు రావాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం సత్యనారాయణను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమీర్. ఉపాధ్యాయ బృందం కొట్టే కనకయ్య. శ్రీవిద్య. దీక్షిత. మమత పాల్గొన్నారు.

# సీఎం కప్ 2024 జిల్లాస్థాయి సైక్లింగ్ పోటీలు



**గణపురం, డిసెంబర్ 19 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సీఎం కప్ 2024లో భాగంగా జిల్లా స్థాయి సైకిలింగ్ పోటీలు చెల్పూర్ గ్రామంలో భూపాలపల్లి జిల్లా డివైస్ ఓ సిహెచ్ రఘు ఆధ్వర్యంలో ఈ క్రీడలకు స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ అధ్యక్షతన బాలురకు 10 కిలోమీటర్లు, బాలికలకు ఐదు కిలోమీటర్లు సైక్లింగ్ పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సైక్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బోనాల రాజమౌళి, సెక్రటరీచాగంటి ఆనంద్, పేట టీఎస్ సెక్రటరీ గట్టి కొప్పుల సురేష్,చేల్పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్ ,స్థానిక మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, మాజీ ఎంపీపీ కావటి రజిత రవీందర్, మాజీ ఎంపిటిసి చెన్నూరి రమాదేవి, ఎంపిటిసి మల్హాల్ రావు, గ్రామపంచాయతీ కార్యదర్శి హరిచంద్ర రెడ్డి, సైక్లింగ్ అసోసియేషన్ కోశాధికారి మల్కాపురం సాంబరాజు, సైక్లింగ్ అసోసియేషన్ సభ్యులు మమత ,శ్రీలత, సరిత, జ్యోతి, అన్ని పాఠశాలల పిఈటిలు,సైక్లింగ్ క్రీడాకారులు ,గ్రామ ప్రజలు, రాజకీయ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# ఖాదర్ పేట గ్రామంలో 208 బూత్ బిజెపి అధ్యక్షుడిగా మహేందర్



చెన్నారావుపేట, డిసెంబర్ 19 (జనంసాక్షి): మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో 208 బూత్ బిజెపి అధ్యక్షుడిగా వీరమల్ల మహేందర్‌ను ఎన్నుకోవడం జరిగింది. ముఖ్య అతిథిగా ఎన్నికల ఇంచార్జ్ తడుక అశోక్, బిజెపి మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్, మండల మాజీ అధ్యక్షులు దామెరు ప్పుల శేఖర్‌ల ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షునిగా మహేందర్‌ను ఎన్నుకున్నట్లు గురువారం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దామెరుప్పుల శీను, కొనుకటి నవీన్, బిజేవైఎం మండల అధ్యక్షులు సోషల్ మీడియా కన్వీనర్ కీసరి సాంబరాజు, చిన్న శీను, దామరుప్పుల రాజకుమార్, నాగపురి రాంబాబు, చింతం రజిత, గుంటి కుమారస్వామి, సురేందర్, రాజేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆకతాయిలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఇన్స్పెక్టర్ షీటీం బృందం

వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 19 (జనంసాక్షి) హనుమకొండ లోనీ పబ్లిక్ గార్డెన్ ఏరియాలో మహిళల పట్ల ఆకతాయిల ఇబ్బందులు పేడుతున్నారు అనే విషయాన్ని తెలుసుకున్న షీ టీం బృందం నేటి సాయంత్రం సమయంలో రెక్కీ నిర్వహించి 20 మంది ఆకతాయిలను పట్టుకొని తమదైన శైలిలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది ఇదే విషయంపై రెక్కీ నిర్వహించి ఆకతాయిలకు పట్టుకొని కౌన్సిలింగ్ ఇచ్చిన షీటీం ఇన్స్పెక్టర్ సుజాత మాట్లాడుతూ మహిళలకు రక్షణ కొరకు షీ టీం బృందం పనిచేస్తుందని ఎలాంటి సమయాల్లో అయినా మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎవరైనా వాట్సాప్, ఇంస్ట్రాగ్రామ్, ఫేసుబుక్, సామజిక మధ్యమాలలో గాని ఎలాంటి పరంగా అయినా మహిళలపై అలా చేసిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకొని మహిళకు న్యాయం జరిగెలాగా చూస్తూ మరియు మహిళలపై ఏ లాంటి సంఘటనలు జరిగిన షీ టీమ్ ని సంప్రదించాలని కోరారు ఏమైనా సమాచారం



ఇవ్వాలనుకుంటే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయగలరు 87126 85257 8712685142 8712685270.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ కంచి విద్యాసాగర్ హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ, భాస్కర్ ,యాదగిరి, కానిస్టేబుల్స్ వంశీకృష్ణ, రాంరెడ్డి, మహిళా కానిస్టేబుల్ పూర్ణ , సువార్త తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు మెరుగైన విద్యుత్ సేవలు అందిస్తున్నాం

◆ డిఈ ఆపరేషన్ ఘనపూర్ వై రాంబాబు



**స్టేషన్ ఘన్పూర్, డిసెంబర్ 19 , (జనంసాక్షి) :**అన్నదాతలకు మెరుగైన విద్యుత్ సేవలు అందిస్తున్నా మని డిఈ ఆపరేషన్ ఘనపూర్ వై రాంబాబు అన్నారు. ఘనపూర్ డిఈ కార్యాలయంలో గురువారం డిఈ వై రాంబాబు విలేఖరులతో మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ బోరు బావులకనెక్షన్ల పనులు పూర్తి చేయడంలో జిల్లాలోనే ఘనపూర్ డివిజన్ ముందంజలో ఉన్న దన్నారు. ఇంతటి విజయంలో విద్యుత్ సిబ్బంది కష్టం విద్యుత్ వినియోగదారుల సహకారం ఉందన్నారు. మొత్తం డివిజన్ పరిధిలోని మండలాల వారీగా ఘన పూర్ 36, రాజవరం 64,జాఫర్గడ్ 54, శివునిపల్లి 18, పాలకుర్తి టౌన్ 58, పాలకుర్తి రూరల్ 29, కొడకండ్ల21 ఒక నెలలోనే మొత్తం 280 వ్యవసాయ సర్వీసులు మంజూరు చేశామన్నారు. ఘనపూర్ డివిజన్ లోనే 18 కోట్ల రూపాయలు విద్యుత్ బకాయిలు రావాల్సి ఉందన్నారు. అందుకు సిబ్బంది ప్రమేయంతో ప్రత్యేక వాహనాల్లో టామ్, టామ్ చేపించి వినియోగదారులకు అవగాహణ కల్పిస్తూ బకాయిలు రాబట్టే ప్రయత్నం చేస్తున్నామన్నారు. విద్యుత్ వినియోగదారులు బకాయిలు లేకుండా కరెంటుబిల్లులు చెల్లించినపుడే ఇంకా అభివృద్ధి పనులు చేయడానికి వీలుంటుందన్నారు.కొన్ని ప్రదేశాల్లో రెట్కతులే స్వయంగా విద్యుత్ రిపేర్లు చేస్తున్నారని సిబ్బంది వచ్చేవరకు వేచి చూడకుండా తామే స్వంతంగా నియంత్రికల ఫ్యూజులు మార్చుట జంపర్లు కల్పుట లాంటివి చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి సొంత నిర్ణయాలు తీసుకుని అపాయాలు కొని తెచ్చుకోవద్దని హెచ్చరించారు. 280 వ్యవసాయ విద్యుత్ సర్వీసులు అమర్చుటకు అవస రం ఉన్నదగ్గర విద్యుత్ స్తంబాలు,విద్యుత్ నియంత్రిక లు,కరెంటు వైర్లను అమర్చుటకు విద్యుత్ సౌంస్థకు కోట్లలో భారం పడిందని విద్యుత్ వినియోగదారులు బకాయిలు లేకుండా బిల్లులు చెల్లిస్తే ఇంకా అభివృద్ధి పనులు సాధ్యమన్నారు. యుద్ధప్రాతికన పనులు నిర్వహిసున్నామని అందుకు విద్యుత్ సిబ్బంది కూడా సైనికుల్లా పనిచేస్తున్నారని చెప్పారు.

# విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణతో మెలగాలి

◆ ఏం ఈ ఓ అంకం ప్రేమ్ సాగర్

**ఖానాపూర్ రూరల్ 19 డిసెంబర్ (జనంసాక్షి):** విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణతో మెలగాలని ఖానాపూర్ ఎంఈఓ అంకం ప్రేమ్ సాగర్ అన్నారు. గురువారం ఖానాపూర్ మండలంలోని సత్తెనపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేటి సమాజానికి అనుకూలంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం అంతర్జాతీయ స్థాయిలో ముందుచుటకు మేధావులే కారణమని అన్నారు. ఏ లాంటి సమాజ వ్యతిరేక పనులకు లోను కాకుండా విద్య పట్ల శ్రద్ధ కనబరచాలని అన్నారు. ప్రతి కాంపిటీటివ్ పరీక్షల్లో పాల్గొని పాఠశాలకు మంచి పేరు తేవాలని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. సత్యసాయి ట్రస్ట్ సీనియర్ సభ్యులు చింతపండు సత్తయ్య మాట్లాడుతూ గత సెప్టెంబర్ నెలలో సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో క్షమించుట అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా ముగ్గురు విద్యార్థులు గెలుపొందారని మొదటి బహుమతి స్పందన, రెండో బహుమతి వర్షా గౌడ్, మూడో బహుమతి అనిత గౌడ్ లకు ఆయన బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఆర్ శంకర్, కే కిష్టయ్య ,రాజేందర్, గీతారాణి ,సుజాత,లు ఉన్నారు.

# కేంద్ర హోం మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో(జనంసాక్షి)** :రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమాన పరిచిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. గురువారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ అసోసియేషన్, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెంటనే తన మంత్రివర్గం నుంచి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా బర్త్ఫ్ ఆఫ్ చేయాలని పలువురు డిమాండ్ చేశారు.

**బి.ఆర్. ఎస్ ఆధ్వర్యంలో నిరసన :**

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాగజ్ నగర్ పట్టణంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్రం మంత్రి అమిత్ షాక్ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంబేద్కర్ను అవమాన పరిచిన అమిత్ షా పై చర్యలు తీసుకొని, కేంద్ర మంత్రివర్గం నుంచి తొలగించాలని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో తాలూకా కన్వీనర్ శ్యామ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**నల్లబెల్లి, డిసెంబర్ 19 (జనంసాక్షి):** ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పిఆర్టియు మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చిన ప్రకారం ఎస్ఎస్ఏ ఉద్యోగ, ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, అందరిని రెగ్యులర్ చెయ్యాలని, హెల్త్ కార్డులు ఇప్పించాలని పలు అంశాలపై గత పది రోజులుగా ఏకశిలా పార్కు వద్ద ధర్నా చేస్తున్నందున భోజన విరామం సమయంలో పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలను ధరించి ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం తెలిపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వసంత, మేడేపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం కృష్ణమూర్తి, రాష్ట్ర బాధ్యులు సతీష్ కుమార్, బద్రీనాదం, రవీందర్, నాగరాజు పాల్గొన్నారు.

# తూనిక కొలమానంపై విజ్ఞాన క్షేత్ర పర్యటన

**కొత్తగూడ డిసెంబర్ 19 (జనంసాక్షి) :**మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఎంపీపీఎస్ దొరవారి వేం పల్లి పాఠశాల విద్యార్థులను విజ్ఞాన క్షేత్ర పర్యటనలో భాగంగా గ్రామ శివారులోని రైతుల ధాన్యం బస్తాల వద్దకు తీసుకెళ్లి తూకంపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సువర్ణపాక కృష్ణ మాట్లాడుతూ కళ్లాల వద్ద కాంటా ఏవిధంగా బరువులు ఏ విధంగా కొలుస్తున్నారు. గతంలో బాట్ల కాంతారావు పై అదేవిధంగా డిజిటల్ యుగం నాటి డిజిటల్ కాంటాలపై విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం ద్వారా చూపించడం జరిగింది.అలగే విద్యార్థుల బరువులను కోలువడం వారి తోటి మిత్రుల బరువులను వారికి ప్రత్యక్షంగా తెలియజేయడం జరిగిందని, అలాగే కళ్లాల వద్ద కాంటా వేసి తూకాల్లో ప్రతి రైతులను అవగా హన ఉండాలని ,విద్యార్థులకు బరువులను ఏవిధంగా కొలువులో అవగాహన కల్పించడానికి క్షేత్ర పర్యటన చేపట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అండెం కృష్ణారెడ్డి, అంగన్వాడి టీచర్ భారతి , గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణలు చెప్పాలి



**బోథ్, డిసెంబర్ 19(జనంసాక్షి):** పార్లమెంట్లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా వాక్యాలు రాజకీ య దుమారం రేపుతుంది.అమిత్ షా వాక్యాలపై వివక్ష నేతలు తీవ్ర ఆగ్రహాం వ్యక్తం చేశారు. ఈ క్రమం లోనే అమిత్ షా వాక్యాల పై తాజాగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి గురువారం మండల కేంద్రంలోని మీడియాతో మాట్లాడుతూ ఈ దేశంలో వ్యాపార వేత్త ఆదాని, ప్రధాని మోడీ బిజెపి మాత్రమే ఉండాలని బిజెపి పార్టీ చూస్తుందని ఆరోపించారు. ప్రతి పౌరుడి సమానత్వం కోసం కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పోరాడు తున్నారని తెలిపారు. కుల,మత, ధనిక అంతరాలను సూచించే మనుధర్మ శాస్త్రాన్ని బిజెపి అనుసరిస్తుందని వెల్లడించారు. అంబేద్కర్ పేరు తలచడాన్ని అమిత్ షా తప్పు పట్టడం అంటే అంబేద్కర్‌ను అవమానించడమేనని ఆరోపించారు. దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అట్టడుగు వర్గాలకు అంబేద్కర్ దేవుడు అని చెప్పుకొచ్చారు. అంబేద్కర్ ఔన్నత్యాన్ని చాటింది నెహ్రూ అని అంబేద్కర్ పేరు లేకుండా చేసే కుట్ర చేస్తుందని భవిష్యత్తులో ఒకే ఎన్నిక ఒకే పార్టీ ఒకే వ్యక్తి అనే కుట్రకు బిజెపి తెరలేపింది అని ఆరోపించారు.

### రాష్ట్రస్థాయి బయోసైన్స్ టాలెంట్‌కు

# మస్కాపూర్ హైస్కూల్ విద్యార్థిని ఎంపిక



ఖానాపూర్ రూరల్ 19 డిసెంబర్ (జనం సాక్షి): తెలంగాణా బయోసైన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన బయోసైన్స్ టాలెంట్ టెస్టులో మస్కాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని మైస నందిని ప్రతిభ కనబర్చి ఆంగ్ల మాధ్యమం విభాగంలో ప్రథమ స్థానం సాదించి రాష్ట్రస్థాయి పరీక్షను ఎంపికైంది. ఈసందర్భంగా గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థిని అభినందించారు. 50 మార్కులకు 47 మార్కులు సాధించటం హర్షనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, ఉపాధ్యాయులు తొంటి శంకర్, కుర్ర శేఖర్, జాడి శ్రీనివాస్, వెన్నం అంజయ్య, శోభారాణి, షఫీ,ఇమ్రాన్, ఫరాజ్, కిషన్ ప్రసాద్, లక్ష్మణ్ రావు,చందన, విజయ్, రవి తదితరులు పాల్గోన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

◆ ఆలిండియా సఫాయిూ మజ్దూర్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి సోదా రామకృష్ణ

**పరకాల, డిసెంబర్ 19 (జనంసాక్షి):** షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఆలిండియా సఫాయిూ మజ్దూర్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి సోదా రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. గురువారం రోజున ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ ఏబిసిడికి అనుకూలంగా మద్దతిస్తూ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించాలని, అందులో మెహత్తర్ సమాజానికి వారి జనాభా తమాషా ప్రాతిపదికన విద్యా ,ఉద్యోగ ఇతర రంగాలలో సముచిత స్థానం కల్పించాలని కమిషన్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా వాల్మీకి సంఘ అధ్యక్షులు అమిత్ బహుత్,



విజయ బహుత్, ఆకాష్ కాకుడా, రాజు బహుత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టును సందర్శించిన విద్యార్థులు



**ఖానాపూర్ డిసెంబర్ 19(జనంసాక్షి):** మండలంలోని విజేత పాఠశాల విద్యార్థులు ఎడ్యుకేషన్ ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా గురువారం పట్టణంలోని కోర్టును సందర్శించారు. ఈ సందర్భంగా జడ్జి జితిన్ కుమార్‌ను కలిసి విద్యార్థిని విద్యార్థులు చట్టాలపై తెలుసుకున్నారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు జితిన్ కుమార్ ఓపికగా సమాధానాలు ఇచ్చారు. అనంతరం కోర్టు ఆవరణలో జితిన్ కుమార్ ను పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మంత్ర రాజ్యం సురేష్, వెంకట్ మహేంద్ర, కిషోర్ నాయక్, బాసెట్టి శివ, వెంకటేష్, వెంకటరమణ లతోపాటు పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్, సిబ్బంది రాజేష్, సుస్మిత, ప్రవళిక, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ



**రాయపర్తి,డిసెంబర్ 19(జనంసాక్షి):** ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీల్లో మండల స్థాయిలో గెలిచి జిల్లా స్థాయికి ఎంపిక కాబడిన క్రీడాకారులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి టీ షర్ట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల ప్రతిభను వేలుకి తీయడమే లక్ష్యంగా కృషి చేస్తుందని అన్నారు.క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో గెలిచి ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు.

# ఘనంగా రేఖా నాయక్ జన్మదిన వేడుక



**ఖానాపూర్ డిసెంబర్ 19 (జనంసాక్షి)** మాజీ ఎమ్మెల్యే అజ్మీర రేఖా నాయక్ జన్మదిన వేడుకను ఆమె నివాస గృహంలో ఘనంగా నిర్వహించారు. గురువారం రేఖా నాయక్ జన్మదిన వేడుకను పురస్కరించుకొని ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శ్యాం నాయక్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి బర్త్డే శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, రేఖా నాయక్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇళ్లు

◆ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ బ్యూరో, డిసెంబర్19,(జనంసాక్షి):** అర్హులైన లబ్ధిదారులందరికి ఇందిరమ్మ ఇళ్ళు అందజేస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం ఇందిరమ్మ ఇండ్లు సర్వేలో భాగంగా 33 వ వార్డు భాగ్యనగర్ కాలనీలో ఇంటి ఇంటికి తిరిగి సర్వేలో పాల్గొన్నారు.ఈసందర్భ ంగా ఆమె మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది ఎలాంటి తప్పులు దొర్లకుండా అర్హులైన పేదవారికి గుర్తించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అనిరుఃు కాలనీవాసులు అద్ప శ్రీకాంత్,డి ఎస్ రాజేశ్వర్, రంగు రమేష్, అడిదేల రాజేశ్వర్, మున్సిపల్ సిబంది షోయబ్, నరేష్ తదితరులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన కౌన్సిలర్



నర్సంపేట. డిసెంబర్19 .(జనంసాక్షి)నర్సంపేట పట్టణా లోని పలు అభివృద్ధి పనులను ప్రారంభించి కౌన్సిలర్ . 19 వార్డు లక్ష్మి. రామ నంద్. . గురువారం తెలిపారు వారు మాట్లాడుతూ 19వ వార్డులో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన నట్లు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో డి యు ఎఫ్ ఐ డి ఎస్. నిధుల ద్వారా ఒక కోటి అరవై లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, సైడ్ కాలువల, పనులను కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించడం తెలిపారు వార్డు ప్రజల సహకారంతో భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకొని వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, ఎలకంటి విజయ్ కుమార్, ములకల వినోద-సాంబయ్య, ఓర్సు అంజలీ-.అశోక్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతల కమలాకర్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, కీసరి నరేందర్, పుల్లూరి సాంబయ్య, కోడిజుట్టు చంద్రమౌళి, మహాదేవని జగదీష్, మహాదేవని రాజ్ వీర్, వార్డు యూత్ అధ్యక్షులు కొండి రాజేష్, కీసరి రాజీవ్, నాడెం కన్నా, అందె అశోక్, అమీర్, కొలువుల శివ, అందె రంజిత్, గణపతి, తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలి

◆ ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి అక్బర్ అలీ



**రామకృష్ణాపూర్, డిసెంబర్ 19(జనంసాక్షి)** : మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ రైల్వే స్టేషన్ ఏరియాలో గల కమ్యూనిటీ హాల్ లో రిటైర్డ్ కార్మికుల పలు సమస్యలపై కార్మికులు రిటైర్డ్ కార్మికులతో నేడు ఉదయం 10 గంటలకు చర్చిస్తామని ఏఐటయుసి సెంట్రల్ కార్యదర్శి అక్బర్ అలీ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సీనియర్ నాయకులు ఇప్పకాయల లింగయ్య పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో పోరాటాలను ఆపలేరు

◆ జనగాం రవీందర్



**ములుగు/వెంకటాపూర్, డిసెంబర్19(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షెడ్యూల్ కులాలను వర్గీకరిస్తామని ప్రకటన చేయగా దానికి బదులుగా రాష్ట్రంలోని మాల, మాల ఉపకులాల వారు అసెంబ్లీని ముట్టడి గురించి గురువారం అర్ధరాత్రి సుమారు 12 గంటలకు ములుగు జిల్లాలో ఇంటలిజెన్స్ సమాచారం మేరకై మాలల ఐక్యవేదిక నాయకులను అరెస్ట్ చేయడం జరిగింది.అరెస్టు అయిన వారిలో వెంకటాపూర్ మండలంలోని మాలల ఐక్య వేదిక ములుగు జిల్లా కో కన్వీనర్ జనగాం రవి ని వెంకటాపూర్ పోలీసులు అరెస్ట్ చేసినారు.లక్మిదేవిపేట్ గ్రామంలో పత్తిరి దశరధంను,వెంకటాపూర్ గ్రామం నుండి కుక్కల నారాయణ ను,నర్సాపూర్ గ్రామం నుండి జూకంటి రాజమొగిలి ను, వెంకటాపూర్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది.ఇలాంటి అరెస్టులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ షెడ్యూల్డ్ కులముల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తూ ఉన్నది.

# ఎంఎల్‌ఏ కడియం శ్రీహరిని సన్మానించిన నీల శ్రీధర్

**స్టేషన్ ఘన్పూర్, డిసెంబర్ 19 ,(జనంసాక్షి)** :నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న అబివృద్ధి ప్రదాత మాజీ ఉప ముఖ్య మంత్రి, ఎంఎల్ఏ కడియం శ్రీహరి ని స్టేషన్ ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నీల శ్రీధర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలోనే ఆర్టీసీ లో మహిళలకు ఫ్రీ సౌకర్యం,5 వందలకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్లు కరెంట్ ఫ్రీ, రైతులకు2లక్షలు రుణమాఫీ చేసిందని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 5 లక్షల నుండి 10 లక్షల రూపాయల పెంచిందని ఇప్పటివరకు 50 వేల పైన ఉద్యోగాలు కల్పించిందని అర్హులకు ఇందిరమ్మ ఇళ్ళు కూడా ఇస్తుందని, త్వరలో రేషన్ కార్డులను ఇస్తుందని, ఇప్పటికే విద్యా వైద్యా పరంగా అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి 10 నెలల్లోనే 750 కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు తీసుకురావడం జరిగిందన్నారు. నియోజకవర్గ కేంద్రంలో వందపడకల ఆసుపత్రి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట ఉండేలాఇంటగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం తదితర అభివృద్ధి పనులు తీసుకురావడం జరిగింది అన్నారు. ఎంతో అభివృద్ధి చేసిన కడియం శ్రీహరి ని స్టేషన్ ఘన్పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం లో



కడియం శ్రీహరిని సన్మానించడం జరిగిందని అన్నారు. సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, నీల సోమన్న, నీల నరసిములు, మునిగెల సంపత్, నీల సాంబ రాజు, మునిగేల కుమారస్వామి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నీల వెంకటేశ్వర్లు, నీల రాజు తదిత రులు పాల్గొన్నారు.

# అమిత్ షా మీద దేశం ద్రోహం కేసు నమోదు చేయాలి

● ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నర్సింహా మూర్తి



**నూగూర్ వెంకటాపురం డిసెంబర్ 19(జనం సాక్షి):** రాజ్యాంగ బద్ధం అయిన పదవి లో ఉంటూ లౌకిక వాదాన్ని విస్మరించి నిండు పార్లమెంట్ లో అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి గురువారం పత్రికా ప్రకటన ద్వారా తీవ్రంగా ఖండించారు. ఏడుసార్లు దేవుణ్ణి స్మరిస్తే స్వర్గానికి వెళ్తారు, అంబేద్కర్ ని తలుసు కుంటే ఏమొస్తది అనడం బిజెపి మనువాద సిద్ధాంతాన్ని బహిర్గతం చేసిందన్నారు. ఆర్టికల్ 25 ప్రకారం దేశ ప్రజలకు మత స్వేచ్ఛ హక్కు కల్పించింది రాజ్యాంగం అన్నారు. భారత ప్రజల మైన మేము మాకు మేముగా రాజ్యాంగాన్ని సమర్పిస్తున్నాము అని ప్రవేశికలో రాసి ఉందని ఆయన పేర్కొన్నారు. ఎక్కడ దేవుడు అనే ప్రస్తావన లేదని గుర్తు చేశారు. దేశంలో రోజు రోజు కి హిందుత్వ ఉన్మాదం పెరుగుతోందన్నారు. రాజ్యాంగాన్ని అంగీకరించని ఆర్ ఎస్ ఎస్ గుండాల లక్ష్యం మనువాద స్థాపనే అన్నారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు డబ్బు, మతం అనే సామాజిక తేడాలు లేకుండా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు.దేశానికీ స్వాతంత్రం వచ్చిన తర్వాత నల్ల దొరల నుండి అణగారిన వర్గాలను రక్షించేందుకు రూపొందించిన సామాజిక వజ్రాయుధం రాజ్యాంగం అన్నారు. ప్రజాస్వామ్య స్థాపన రాజ్యాంగం వల్లనే జరిగిందన్నారు. హిందుత్వ ఉగ్ర మూకల దాడులు దేశంలో చట్టబద్ధం అయ్యే దిశగా పాలన కొనసాగుతోందని విమర్శించారు. ఇది దేశ ప్రజలను ఎంతో కలవర పెడుతోంది అన్నారు. ఇది ప్రజా స్వామ్యానికి గొడ్డలి పెట్టు అన్నారు. ప్రజా స్వామ్యం పై పార్లమెంట్ సాక్షిగా దాడి జరిగినాదన్నారు. భిన్నత్వాన్ని, దేశ ప్రతిష్టను దెబ్బ తీసే విధంగా ఉన్న అమిత్ షా వ్యాఖ్యలను దేశం మొత్తం ఖండించాలని పిలుపునిచ్చారు. మహిళా రిజర్వేషన్ విషయం లో ఇచ్చిన హామీకి కట్టుబడి హిందూ కోడ్ బిల్లు కు మద్దతు ఇవ్వక పోవడం తో తన పదవికి రాజీనామా చేసిన నిబద్ధత కలిగిన నాయకుడు అంబేద్కర్ అని తెలియజేసారు. అంబేద్కర్ గొప్పతనాన్ని పొరుగు దేశాలు గుర్తించిన మనువాదులు గుర్తించక పోవడం దురదృష్టం అన్నారు. అమిత్ షా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ రూపకర్త పైన చేసిన వ్యాఖ్యలను ఉపేక్షించ కూడదు అన్నారు. దేశ సార్వ భౌమత్వాన్ని, సమైక్యతను, లౌకిక వాదాన్ని అప్రతిష్ట పాలు చేసిన అమిత్ షా మీద దేశం ద్రోహం కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# బ్యాంకింగ్ సేవలకు మించి తపాలా సేవలు ఉండాలి

● పోస్టల్ సబ్ డివిజన్ అధికారి సయ్యద్ అజారుద్దీన్



**కాటారం డిసెంబర్ 19 (జనం సాక్షి) :** కాటారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామపంచాయతీలో పోస్టల్ సబ్ డివిజనల్ అధికారి సమక్షంలో ఈ ప్రాంతంలో పోస్ట్ ఆఫీస్ జరుగుతున్న అభివృద్ధి ప్రజాసేవలపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ సబ్ డివిజన్ లో పనిచేస్తున్న కాటారం మహదేవ్పూర్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని వాళ్లు అందరూ హాజరైనారు. కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఏ విధంగా సేవలు అందిస్తున్న విషయాన్ని కుల కుశంగా చర్చించారు. ఈ ప్రాంతంలో నక్సలైట్ ప్రభావిత ప్రాంతం కావడంతో ప్రతి గ్రామానికి ఒక పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయడం జరిగినది. చేసిన క్రమంలో ఈ ప్రాంత వాసులకు సేవలు అందుతున్నాయా లేదానే విషయాన్ని చర్చించారు. కేంద్ర ప్రభుత్వం కానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు సజావుగా అందుతున్నాయా లేదా అనేది ప్రతి ఒక్కరి అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితిలోనూ ప్రజలకు సేవ చేయాలనేది వారి భావన మారుమూల అటవీ ప్రాంతం బ్యాంకింగ్ సేవలు వారికి అందుబాటులో ఉండవు కావున ప్రభుత్వం పోస్ట్ ఆఫీస్ నమ్ముకొని విస్తరించిన భాగంలో సరిగా న్యాయం చేయాలని ఎవరు కూడా డ్యూటీలో భాగంగా అశ్రద్ధ వహించకూడదని చెప్పారు. బ్యాంకింగ్ సేవలకు సమానంగా అదే రీతిలో ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాలను రోజువారీగా ప్రజలు వద్ద తిరుగుతూ చెప్పాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తపాల పోస్టు సబ్ డివిజనల్ అధికారి సయ్యద్ అజారుద్దీన్ గ్రామీణ ప్రాంత తపాల ఉద్యోగులకు కార్యక్రమం నిర్వహించారు. మెయిల్ ఎవర్ సీర్ సత్యం సీనియర్ బిపిఎం సురేష్ రెడ్డి కిష్టయ్య రవి జానీ చింతకాని బిపిఎం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ మండల అధ్యక్షుడిని సన్మానించిన ఝాన్సీ రెడ్డి

**రాయపర్తి,డిసెంబర్ 19(జనంసాక్షి) :** రాయపర్తి మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ముద్రబోయిన వెంకన్న,మండల యూత్ అధ్యక్షుడు నరసింహుల రమేష్ ను గురువారం పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా వారికి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్,మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,పాలకుర్తి దేవస్థానం చైర్మన్ కృష్ణమాచార్యులు,నాయకులు లేతాకుల యాదవ రెడ్డి,బొమ్మెర కళ్యాణ్ పాల్గొన్నారు.

## జెడ్పిహెచ్ఎస్ విద్యార్థి ప్రతిభ

**ములుగు/వెంకటాపూర్,డిసెంబర్19 (జనం సాక్షి):** శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా తెలంగాణ గణిత ఫోరం ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ మరియు రెసిడెన్షియల్ పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు జెడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల ములుగు నందు జిల్లా స్థాయి గణిత ప్రతిభ పోటీ పరీక్షలను 18 డిసెంబర్ 2024 న నిర్వహించడం జరిగింది.ఈ టాలెంట్ టెస్ట్ లో తెలుగు మీడియం నందు ఈ కావ్య జడ్పీహెచ్ఎస్ నల్లగుంట విద్యార్థిని ద్వితీయ స్థానం సాధించారు.ఈ టాలెంట్ టెస్ట్ లో విజేత గా నిలిచిన వారికి ములుగు జిల్లా విద్యాధికారి (డీఈవో) పానిని ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు.

# కాకతీ కదనభేరి పోస్టర్ ఆవిష్కరణ

**కొత్తగూడ డిసెంబర్ 19 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని మంగళవారం రోజున వివిధ పాఠశాల కార్యాలయాల్లో రాష్ట్ర బాధ్యులు రవిచంద్ర కాకతీకదన భేరి పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం కొనసాగించాలని కోరుతూ ఈనెల 22న వరంగల్ ఇస్లామియా గ్రౌండ్లో జరిగే భారీ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఇటీవల కేంద్ర మంత్రి వర్గం యూపీఎస్ విధానం ను ఆమోదం తెలపిందని, ఏప్రిల్ 1 2025 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేయనున్న ఏకీకృత పెన్షన్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ డిసెంబర్ 22న ఉద్యోగ ఉపాధ్యాయుల తో వరంగల్ జిల్లా కేంద్రంగా భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు.ఈ ఏకీకృత పెన్షన్ విధానం అనేది కేవలం ఉద్యోగులను మోసగించి, కార్పొరేట్ల కడుపు నింపడానికి వచ్చింది తప్ప ఉద్యోగి కుటుంబానికి సామాజిక భద్రత చేకూర్చే పథకం కాదని దీన్ని తీవ్రంగా ప్రతిఘటించాల్సిన సమయం ఆసన్నమైనదని తెలిపారు.ఈ కార్యక్రమంలో టి .ఎస్. సి .పి .ఎస్ యు.మండల అధ్యక్షులు వాసం ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి సువర్ణపాక కృష్ణ , కోశాధికారి దనసరి లక్ష్మణ్ , కార్యదర్శి బిజ్జ అశోక్ , ఏటీఎఫ్ జిల్లా నాయకులు కల్తీ ఎల్లయ్య , వివిధ కార్యాలయాల అధికారులు ,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిపిఎస్ ఉద్యోగులు , ఓపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.




# వడ్ల కొనుగోలు కేంద్రం తనిఖీ

● మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టల్ సందర్శన



**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 19 (జనం సాక్షి):** వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి , గుణాలోకేశ్వరా రైస్ మిల్ లక్ష్మీపురంలో ఇందిరమ్మ గృహ సర్వే గిర్నిబావిలోని మహాత్మ జ్యోతిరావు పూలే మోడల్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం దుగ్గండి ఎంపీడీవో లెక్కల అరుంధతి తాసిల్దార్ రవిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని తొగర్రాయి, దుగ్గొండి, మైసంపల్లి, లక్ష్మీపురం లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లక్ష్మీపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు . అనంతరం మహాత్మా జ్యోతి రావు పూలే బీసీ హాస్టల్ ని తనిఖీ చేసి విద్యార్థులతో కలసి భోజనము చేసి న్యూ మెనూ పై అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి తాసిల్దార్ రవిచంద్ర రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి లెక్కల అరుంధతి , మండల పంచాయతీ అధికారి శ్రీధర్ గౌడ్, పంచాయతి కార్యదర్శి కొండల్ రెడ్డి ఆర్ఐ రాంబాబు పాల్గొన్నారు.

## రెండు కంప్యూటర్లు బహుకరించిన పూర్వ విద్యార్థులు



**గోవిందరావుపేట (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను దేశించిన పూర్వ విద్యార్థులు రెండు కంప్యూటర్ల ను గురువారం పాఠశాలకు బహుకరించారు. ప్రభుత్వ పాఠశాలలో, 10వ తరగతి పూర్వ విద్యార్థులు 50 వేల రూ,ల, విలువ గల రెండు కంప్యూటర్లను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సోమా రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి దివాకర్ చేతుల మీదుగా, పాఠశాలకు పూర్వ విద్యార్థులు అందజేశారు, ఈ సందర్భంగా, దివాకర్ , సోమా రెడ్డి మాట్లాడుతూ, ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు, వారి తీపి గుర్తుగా, భావితరాల విద్యార్థులకు, కంప్యూటర్ రంగంలో శిక్షణ పొందాలనే, లక్ష్యంతో, పాఠశాలకు కంప్యూటర్లు బహుకరించిన, పూర్వ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, సతీష్, వేణుగోపాల్, రవి కిరణ్, వీరభద్రి, మరియు, పాఠశాల ఉపాధ్యాయులు, సుధాకర్, వెంకటస్వామి, నాగమణి, పద్మలత, మల్లికార్జున్, ప్రవాహ, అనిత, కిరణ్ కుమారి విద్యార్థులు పాల్గొన్నారు